మీ వార్త మాకు పంపండి: 92949 92992
21.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల
సంపుటి 01 | సంచిక 69
TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
సాయంకాల పత్రిక
www.telanganacapitalnews.com
పేజీలు 04



## బండి సంజయ్‌ని కలిసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఈరోజు ఉదయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిశారు. పూలమాల వేసి శాలువాతో సన్మానం చేశారు. జ్యోతినగర్, కోతిరాంపూర్, కిసాన్ నగర్, విద్యానగర్ కార్పొరేటర్లు గంధం మహేశ్, ఐలేందర్ యాదవ్, ఎడ్ల అశోక్, కచ్చు రవి తదితరులు సంజయ్‌ను కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్న ఆయా నేతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి నుండి బండి సంజయ్ అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రి కావడం ఆనందంగా ఉందన్నారు. రాంపూర్‌లో కలుషిత వాతావరణం సృష్టిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని బండి సంజయ్‌ను కోరినట్లు కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్ చెప్పగా, కిసాన్ నగర్‌లో ఉన్న దేవాలయాలను సందర్శించాలని కోరినట్లు ఎడ్ల అశోక్ పేర్కొన్నారు.

# అవినీతి అనకొండ!

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

ఆయన నగరానికి ప్రజాప్రతినిధి. గత ప్రభుత్వంలోని ఓ పెద్ద మనిషి ద్వారా కార్పొరేషన్‌లో ముఖ్య పదవినే దక్కించుకున్నారు. అటు అధిష్టానం ఆశీస్సులు.. ఇటు ముద్దుగా పిలుచుకునే బావ సపోర్టు తోడవ్వడంతో ఆ ప్రజాప్రతినిధి ఆడిందే ఆటగా ఇన్నాళ్లు నడుస్తోంది. నగరంలో ఏదైనా పని మొదలు పెట్టాలన్నా ముందుగా ఆయనను ప్రసన్నం చేసుకోవాల్సిందే. లేదంటే ఆ పని అక్కడే ఆగిపోవాల్సిందే. కనీసం ఓ ఇల్లు కట్టాలన్నా.. పర్మిషన్ రావాలన్నా.. పర్సంటేజీ పుచ్చుకోవాల్సిందే. ఆయన చేస్తున్న అవినీతి ఒకటా.. రెండా..! చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఆయనకు విలువైన విల్లా కూడా బహుమతిగా ఇచ్చారని పుకారు. స్మార్ట్ సిటీ నిధుల్లోనూ భారీగానే వెనకేసినట్లు ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. తన తోటి వారితో కలిసి ఫంక్షన్ హాళ్లలో పంచుకున్నట్లుగా ఎన్నో గుసగుసలు వినిపించాయి. అయితే.. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం.. ఇప్పుడు తన సీటుకు కూడా ఎసరు రావడంతో వెంటనే పార్టీ మారేందుకు సిద్ధపడినట్లుగా సమాచారం. అందుకే.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునే పడినట్లుగా తెలుస్తోంది.

**చేసిన అవినీతి, పదవి గండం నుంచి బయటపడేందుకు పార్టీ జంప్..?**

- పర్సంటేజీ ఇస్తేనే పని మొదలు
- పైసలు ముట్టనిదే కొబ్బరికాయ కొట్టడు..
- నగరంలో ఏ పని మొదలు పెట్టినా ప్రత్యేకంగా ఇచ్చుకోవాల్సిందే..
- గత ప్రభుత్వంలోని 'పెద్ద' మనిషి ఆశీస్సులతో రెచ్చిపోతున్న వైనం
- అటు భూకబ్జాలు.. ఇటు సెటిల్‌మెంట్లు..
- తాజాగా పార్టీ మారేందుకు ప్రయత్నాలు

మిగతా 2






## సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?

### కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

'సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?' అంటూ కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీబీఐ విచారణ జరిపితే గత ప్రభుత్వ నిర్వాకాలతోపాటు సింగరేణి దుస్థితికి కారకులెవరో తేలిపోతుందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన తరువాత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మళ్లీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అయోమయం స్రుష్టిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

3

తెలంగాణ క్యాపిటల్ 2 www.telanganacapitalnews.com
కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శుక్రవారం 21 మే 2024

- పర్సంటేజీ ఇస్తేనే పని మొదలు
- పైసలు ముట్టనిదే కొబ్బరికాయ కొట్టడు..
- నగరంలో ఏ పని మొదలు పెట్టినా ప్రత్యేకంగా ఇచ్చుకోవాల్సిందే..
- గత ప్రభుత్వంలోని 'పెద్ద' మనిషి ఆశీస్సులతో రెచ్చిపోతున్న వైనం
- అటు భూకబ్జాలు.. ఇటు సెటిల్‌మెంట్లు..
- తాజాగా పార్టీ మారేందుకు ప్రయత్నాలు
- చేసిన అవినీతి, పదవి గండం నుంచి బయటపడేందుకు జంప్..?

TELANGANA CAPITAL EXCLUSIVE




# అవినీతి అనకొండ

**(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)**

ఆయన నగరానికి ప్రజాప్రతినిధి. గత ప్రభుత్వంలోని ఓ పెద్ద మనిషి ద్వారా కార్పొరేషన్‌లో ముఖ్య పదవినే దక్కించుకున్నారు. అటు అధిష్టానం ఆశీస్సులు.. ఇటు ముద్దుగా పిలుచుకునే బావ సపోర్టు తోడవ్వడంతో ఆ ప్రజాప్రతినిధి ఆడిందే ఆటగా ఇన్నాళ్ల నడుస్తోంది. నగరంలో ఏదైనా పని మొదలు పెట్టాలన్నా ముందుగా ఆయనను ప్రసన్నం చేసుకోవాల్సిందే. లేదంటే ఆ పని అక్కడే ఆగిపోవాల్సిందే. కనీసం ఓ ఇల్లు కట్టాలన్నా.. పర్మిషన్ రావాలన్నా.. పర్సంటేజీ పుచ్చుకోవాల్సిందే. ఆయన చేస్తున్న అవినీతి ఒకటా.. రెండా..! చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఆయనకు విలువైన విల్లా కూడా బహుమతిగా ఇచ్చారని పుకారు. స్మార్ట్ సిటీ నిధుల్లోనూ భారీగానే వెనకేసినట్లు ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. తన తోటి వారితో కలిసి ఫంక్షన్ హాళ్లలో పంచుకున్నట్లుగా ఎన్నో గుసగుసలు వినిపించాయి. అయితే.. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోవడం.. ఇప్పుడు తన సీటుకు కూడా ఎసరు రావడంతో వెంటనే పార్టీ మారేందుకు సిద్ధపడినట్లుగా సమాచారం. అందుకే.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునే పడినట్లుగా తెలుస్తోంది.

## కోట్ల రూపాయల పర్సంటేజీలు..

కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీ కింద ఎంపిక చేయడంతో కేంద్రం నుంచి కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్ల వరకు నిధులు వచ్చాయి. అలాగే.. సీఎం ఫండ్స్ కింద మరో రూ.400 కోట్ల వరకు వచ్చాయి. వాటితో పాటు ఇతర ఫండ్స్ వచ్చాయి. వీటి ద్వారా నగరంలో డ్రైనేజీలు, రోడ్లు, శానిటేషన్, పైప్‌లైన్లు, జంక్షన్ల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్స్.. తదితర పనులు చేపట్టారు. అంటే ఒక్కో పనిలో ఎంతో మంది కాంట్రాక్టర్లు ఉన్నారు. అయితే.. ఆ కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టాలన్నా.. ఆ పని ప్రారంభం కావాలన్నా.. అక్కడికి వచ్చి ఈ పెద్దాయన కొబ్బరికాయ కొట్టాలన్నా.. తగిన పర్సంటేజీ ఇవ్వాల్సిందేనట. పనిని బట్టి.. కాస్ట్‌ని బట్టి పర్సంటేజీ డిమాండ్ చేస్తారంట. ఒకవేళ సదరు కాంట్రాక్టర్ ఆ పెద్ద మనిషిని చిన్నచూపు చూస్తే ఆ పని అసలు ప్రారంభానికే నోచుకోదట. ఈ లెక్కన దాదాపు నగరంలో రూ.1,200 నుంచి 1,300 కోట్ల వరకు పనులు చేపడితే ఆ ప్రజాప్రతినిధికి ఏ స్థాయిలో పర్సంటేజీ ముట్టాయో అర్థం చేసుకోవచ్చు.

## వింగ్ వింగ్‌కో ప్రత్యేక అధికారి..

కార్పొరేషన్‌లో ముఖ్యంగా రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్.. తదితర ప్రధాన డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. అయితే.. ఆయా డిపార్ట్‌మెంట్లకు చెందిన ఒక్కో అధికారిని ఈ ప్రజాప్రతినిధికి సంబంధించిన పనులను చక్కబెట్టాలట. నగర అభివృద్ధి పనలన్నీ ఆ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుంటాయి కాబట్టి వారే బయట పర్సంటేజీలు మాట్లాడుకొచ్చి ఆ 'సార్'కు ముట్టజెప్పాలట. లేనిపక్షంలో ఆ అధికారులపై కక్ష సాధింపు చర్యలు తప్పవట. ఒకవేళ ఆ అధికారులపై ఏవేని ఫిర్యాదులు వచ్చినా సదరు ప్రజాప్రతినిధి కాపాడుకొస్తారని సమాచారం. ఉన్నతాధికారులతో మాట్లాడి వారి జోలికి పోకుండా అడ్డుకుంటారని వినికిడి.

## రేకుర్తిలో భూదందా.. భూకబ్జా..

గత ప్రభుత్వ హయాంలో పెద్దాయన భరోసా చూసుకొని సదరు ప్రజాప్రతినిధి భూదందాలు, భూకబ్జాలకు సైతం పాల్పడినట్లుగా సమాచారం. ఓ డీఈ స్థాయి అధికారితో కలిసి కరీంనగర్ రూరల్ మండలం రేకుర్తిలో పది గుంటల స్థలాన్ని కబ్జా చేశారని తెలిసింది. వాటితోపాటు ఇంకా ఆయనపై చాలావరకు ఆరోపణలు ఉన్నాయి. అయితే.. ఈ ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ డీఈని ట్రాన్స్‌ఫర్ చేసింది. కానీ.. ఆ ల్యాండ్‌పై మాత్రం ఇంతవరకు ఎలాంటి విచారణ చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుత మంత్రులు, లేదంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు స్పందించి ఎంక్వయిరీకి డిమాండ్ చేస్తే మరిన్ని అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని పలువురు అంటున్నారు.

## స్మార్ట్ సిటీ కింద ఇస్మార్ట్ ఇల్లు..

అటు నగరం స్మార్ట్ సిటీ కావడం... కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు రావడంతో ఆ ప్రజాప్రతినిధి పంట పండినట్లైంది. అంతేకాదు స్మార్ట్ సిటీ కాంట్రాక్ట్ ఇచ్చినందుకు సదరు కాంట్రాక్టర్ రూ.6 కోట్లతో ఆ పెద్ద సార్‌కు విల్లా కట్టిచ్చినట్లుగానూ బయట పుకార్లు షికారు చేస్తున్నాయి. ఆ విల్లాలో 40 వరకు ఏసీలు.. రెండు స్విమ్మింగ్ పూల్స్.. ఓ మినీ థియేటర్.. నాలుగు లిఫ్టులు.. తదితర ఖరీదైన సదుపాయాలు కల్పించినట్లు సమాచారం. ఈ విషయాన్ని గతంలో ఓ కాంగ్రెస్ నేత సైతం ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపించారు. మొత్తానికి నగరం ఇస్మార్ట్ సిటీ అయితే.. ఆయన ఇల్లు మరింత ఇస్మా.. అని పలువురు అంటున్నారు.

## అండాదండ బావనే..

గత ప్రభుత్వంలోని ఆ పెద్దాయనను ఈ ప్రజాప్రతినిధి ముద్దుగా 'బావ' అని పిలుచుకుంటుంటాడు. ఈయనకు అంత పెద్ద పదవి వరించింది కూడా ఆయన వల్లేనని సమాచారం. అధిష్టానం దగ్గర ఆయనకు కీలక వ్యక్తిగా ఉన్నారు. దాంతో బావ పేరును వాడుకుంటూ కోట్లకు పడగలెత్తినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు.. బావ కళ్లల్లో ఆనందం కోసం ఆయనకు సైతం స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్‌తో ఇల్లు కొనిపించి ఇచ్చినట్లుగా పుకార్లు వినిపిస్తున్నాయి. అయితే.. ప్రస్తుతం ఆ పెద్ద మనిషి అదే ఇంట్లో ఉంటున్నా.. తాను మాత్రం అద్దె చెల్లిస్తున్నట్లు పలు ఆధారాలు చూపిస్తున్నారట. పై ఫ్లోర్‌లో ఓనర్లు ఉంటున్నారని చెప్పుకొస్తున్నారట.

## బీజేపీ లోకా... కాంగ్రెస్ లోకా..?

అయితే.. ఇటీవల ఆయన పదవికి గండం ఉందని ప్రచారం సాగుతుండడంతో బీజేపీ, కాంగ్రెస్ ముఖ్య నేతల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎలాగైనా పార్టీ మారాలని నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగానే నిన్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసినట్లుగా తెలుస్తోంది. అయితే.. ఈ నాలుగున్నరేళ్లలో ఆయన చేసిన అవినీతి నుంచి తప్పించుకునేందుకు.. తన పదవిని కాపాడుకునేందుకే ఈ సీరియస్ ప్రయత్నాలు చేస్తున్నారని టాక్ నడుస్తోంది. మరి ఏ పార్టీ ఆయనను కండువా వేసి చేర్చుకుంటుందోనని ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. అవినీతిపరులను పార్టీలో చేర్చుకుంటే పార్టీకి చెడ్డపేరు వస్తుందని ప్రస్తుతం ఉన్న కార్యకర్తలు, నాయకుల నుంచి విమర్శలు వస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే.. ఏ పార్టీ నేత కూడా వెల్ కం చెప్పడం లేదని సమాచారం.

# సాంస్కృతిక జాతర పోస్టర్ ఆవిష్కరణ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిద్దిపేట:** అంతరించిపోతున్న కళలను వెలుగులోకి తీసుకురావాలని, ఆ కళలను బతికించాలని, నేటి తరానికి పరిచయం చేయాలనే తలంపుతో హుస్నాబాద్ నియోజకవర్గ డ్రామాలు, మహిళల కోలాటాలు, యక్షగానాలు తదితర జానపద సాంస్కృతిక కార్యక్రమాల జాతర పోస్టర్ ను హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆవిష్కరించారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను చైర్ పర్సన్ ఇతరులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆకుల రజిత మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలోని గ్రామీణ కళాకారులందరినీ ఒకచోట చేర్చి ఆదివారం వారి కళలను ప్రోత్సహించడానికి ఏర్పరిచే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య సముదాయాల వేలం పాటలు రద్దు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకిలోని బస్టాండ్లో గల 17 గ్రామపంచాయతీ వ్యాపార వాణిజ్య సముదాయాల వేలం పాటలు, సరైనందున ధర రానందున రద్దు పరచినట్లు, వాటిని తిరిగి వేలం వేయనున్నట్లు పంచాయతీ శాఖ అధికారులు తెలిపారు. ఒక్క దుకాణ సముదాయానికి గ్రామపంచాయతీ అధికారులు 10,500 రూపాయలు నిర్ణయించారు. కానీ వేలంపాటలు అంత ధర వరకు చెల్లించటానికి ఎవరు వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో వాటిని రద్దుపరిచినారు. ఈ వేలం పాటలలో మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ ఆంజనేయులు, ఎంపీ ఓ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శులు ప్రణీత్ రెడ్డి, రమేష్, కారోబార్ లక్ష్మణ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

**అంత ధర చెల్లించలేమని వ్యాపారస్తుల ఆవేదన**

తాము ఇప్పటివరకు ఏడు వేల రూపాయల పైన కిరాయి చెల్లిస్తున్నామని, అవి తమకు భారమే నని, ఒకేసారి పది వేల రూపాయల పైబడి అంటే, ఎలా అని పలువురు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు వారు ఇంతకన్నా తక్కువగా నెల కిరాయి తీసుకుంటారని, ప్రభుత్వ అధికారులు మాత్రం వారి కంటే రెట్టింపు రావాలని చూడటం భావ్యం కాదని పలువురు వ్యాపారవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నెల కిరాయాను ఎక్కువ చెల్లించిన పక్షంలో దాని భారం వినియోగదారులపై పడుతుందని, దీనిని అందరూ పరిగణలోకి తీసుకోవాలని పలువురు వినియోగదారులు సైతం పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కిరాయి తగ్గిస్తే బాగుంటుందని, వ్యాపారులతో పాటు వినియోగదారులు కోరుతున్నారు.






# సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?

- కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్
- సింగరేణిని ప్రైవేటీకరించి దివాళా తీయించింది కేసీఆరే
- సింగరేణిలో కేంద్రం వాటా 49, రాష్ట్రం వాటా 51 శాతం మాత్రమే
- రాష్ట్ర ఆమోదం లేకుండా కేంద్రం ప్రైవేటీకరించడం అసాధ్యం
- ప్రజల్లో అయోమయం సృష్టించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర
- అవినీతి విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం విచారణ పేరుతో జాప్యం చేయడమే తప్ప చేసిందేమీ లేదు

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)**

'సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?' అంటూ కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీబీఐ విచారణ జరిపితే గత ప్రభుత్వ నిర్వాకాలతోపాటు సింగరేణి దుస్థితికి కారకులెవరో తేలిపోతుందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన తరువాత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మళ్లీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. ప్రధాని నరేంద్రమోదీ క్రుషి వల్లే ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నం. 2014లో ఐక్య రాజ్యసమితిలో మోదీ మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రతిపాదించడంవల్లే గత పదేళ్లుగా జూన్21 రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నాం. అన్ని రోగాలకు పరిష్కారం యోగా. చిన్నా పెద్ద తేడా లేకుండా క్రమం తప్పకుండా యోగా చేయాలి. 'మన శ్రేయస్సుతోపాటు సమాజ శ్రేయస్సు' అనే నినాదంతో ఈసారి యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. సింగరేణిపై తప్పుడు ప్రచారం. ప్రజలను అయోమయం చేసే కుట్ర. మోదీ రామగుండం వచ్చి సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సింగరేణిలో కేంద్రానిది 49 శాతం వాటా మాత్రమే. రాష్ట్రానిది 51 శాతం ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్ర అనుమతి లేకుండా సింగరేణి ప్రైవేటీకరించడం ఎట్లా సాధ్యం? సింగరేణి ఈ దుస్థితికి రావడానికి ప్రధాన కారణం నాటి సీఎం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. తాడిచర్లలో ఏపీ జెన్ కోకు ఇస్తే... కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేట్ వాళ్లకు అప్పగించింది నిజం కాదా? సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించిందే కేసీఆర్. ఆయన మూర?త్వపు ఆలోచనవల్ల సింగరేణిని పూర్తిగా దెబ్బతీశారు. తన కుటుంబానికి ఏటీఎంగా మార్చుకున్నారు' అని అన్నారు. 'కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. సింగరేణి కార్మికుల పట్ల ప్రేమ ఉంటే గతంలో కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ము మీకుందా? నిన్న ఓ టీవీ ఛానల్ చర్చలో బీజేపీ ఎస్సీ మోర్చా నేత ఎస్.కుమార్ సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా? అని ప్రశ్నిస్తే... కాంగ్రెస్ నేత మాట్లాడుతూ తప్పనిసరిగా సింగరేణిపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తామని చెప్పారు. ఆ మాటకు కట్టుబడి లేఖ రాసే దమ్ముందా? కేసీఆర్ కుటుంబం స్వలాభం కోసం సింగరేణిలో పొట్టుపొట్టు అవినీతి చేస్తే... కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తోంది. కేసీఆర్ సర్కార్ గతంలో నయీం కేసు, మియాపూర్ భూములు, డ్రగ్స్, పేపర్ లీకేజీ వంటి వాటిపై సిట్ వేసి మధ్యలోనే నీరుగార్చారు. కాంగ్రెస్ కూడా అంతే. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం విచారణ పేరుతో జాప్యం చేస్తూ లాభం పొందాలనుకుంటున్నారే తప్ప వేరే ఆలోచనలే లేదు.. మళ్లీ చెబుతున్నా. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు. అసలు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా సింగరేణిని ప్రైవేటీకరించడం కేంద్రానికి సాధ్యమే కాదు' అని స్పష్టం చేశారు.

# భారత్ ఇచ్చిన విలువైన కానుక యోగా

**సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని , యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనంతో ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యం పై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు , సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవాలందించగలని అన్నారు. భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు.అన్ని దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగా ను వినియోగంలోకి తీసుకొచ్చాయనీ అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ ల్లా గా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ ఆనీ తెలుపారు.యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఒత్తిడి, ఆదుర్దా వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు. యోగ శిక్షకులతో కలసి ఎస్పీ అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి,సి.ఐ లు సదన్ కుమార్, అనిల్ కుమార్,మధుకర్,ప్రవీణ్ కుమార్, శ్రీలత, ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్ , యోగ గురువు శ్రీనివాస్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎస్సి ఆధ్వర్యంలో యోగా అవగాహన






**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని , కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్సి) ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సిఎస్సి జిల్లా సిద్దిపేట జిల్లా మేనేజర్ దేవునూరి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మన జీవన విధానం బాగుండాలంటే యోగా అత్యవసరమని చిన్నప్పటినుండి యే , ఈ సాధన చేయాలని ఆయన విద్యార్థులను కోరినారు. యోగా సాధన ద్వారా మెరుగైన జీవన విధానం అవలంభించుకోవాలని, శాంతి, శారీరక, మానసిక ,ఆధ్యాత్మికంగా, ఆరోగ్యంగా ,ఉత్తమ ఆలోచనలు కలుగుతాయి అన్నారు . యోగాను మన రోజువారి జీవన విధానంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందవచ్చు అని స్పష్టం చేశారు. అనంతరం యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించిన వీడియోను విద్యార్థులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేవతి, సిఎస్సి జిల్లా మేనేజర్ దేవునూరి శ్రీనివాస్, సిఎస్సి బెజ్జంకి వీఎల్ఈ మానాల తిరుమల రవి, పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుష్కరకాలం తర్వాత తెరుచుకున్న పాఠశాల



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** గత పుష్కరం కాలం పాటు విద్యార్థులు లేక మూతపడిన పాఠశాల శుక్రవారం తిరిగి విద్యార్థులతో ప్రారంభమైంది. గన్నేరువరం మండలంలోని గోపాల్ రావుపేట ప్రాథమిక పాఠశాల 12 సంవత్సరాల క్రితం విద్యార్థులు లేక, పాఠశాలలో విద్యార్థులు నమోదు కాకపోవడంతో ఇదే అదనుగా భావించిన అప్పటి విద్యాధికారులు పాఠశాలను మూసివేశారు. ఇదిలా ఉండగా ఈ విద్యా సంవత్సరంలో 21 మంది పాఠశాల విద్యార్థులు నమోదు కావడంతో శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు లింగాల మల్లారెడ్డి, స్థానిక ఎంఈఓ కలిసి ప్రారంభించారు. ఈ పాఠశాలలకు ప్రస్తుతానికి రంగనాయకపల్లి నుండి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై నియమించినట్లు ఎంఈఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు లింగాల మల్లారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తీగల శంకర్, మండల ప్రత్యేక అధికారి స్నేహ జ్యోతి, ఎంపీటీసీ అటికం రాజేశం గౌడ్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మల్లేశం గౌడ్, నాయకులు ముసుకు కరుణాకర్ రెడ్డి, బొడ్డు సునీల్, అంగన్వాడి టీచర్లు, వివోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. మండలంలోని దాచారం అనుబంధ గ్రామమైన రామ్ సాగరంలో టిఆర్ఎస్ యూత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఘనపురం తిరుపతి సతీమణి ఇటీవల మృతిచెందగా పరామర్శించి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు . అనంతరం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలాంబర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఆయనతో పాటుగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింది శ్రీనివాస్ గుప్త, కచ్చు రాజయ్య, ముక్కిస తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి , ఏల శేఖర్ బాబు, గుజ్జుల రామారావు ,అర్జున్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీడీ గా పదోన్నతి పొందిన తడుకల సురేష్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఉపాధ్యాయుల పదోన్నతులలో భాగంగా టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తడుకల సురేష్ పి. ఇ. టి నుండి స్కూల్ అసిస్టెంట్(పి డి ) పదోన్నతి పొంది ఈ రోజు సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ ఉన్నత పాఠశాలలో చేరారు.. సురేష్ ముస్తాబాద్ మండలం అవునూర్ పాఠశాల నుండి పదోన్నతి పైన గీతానగర్ స్కూల్ కి వచ్చారు. సురేష్ పి.డిగా పదోన్నతి పొందటం పట్ల టి టి యు జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి, టి. పి టి ఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాలరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సురేష్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారదా, ఉపాధ్యాయ బృందం సురేశ్‌కి స్వాగత పలికారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరి సస్పెండ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మానకొండూర్ నియోజకవర్గంలోని బెజ్జంకి మండలం దాచారం గ్రామానికి చెందిన గుండారం మేకల నాగరాజును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, స్థానిక నాయకుల ఫిర్యాదు మేరకు సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.



## అబ్బా అనేలా హెబ్బా అందం..

మంత్రముగ్ధులను చేసే నటి హెబ్బా పటేల్ తన తాజా పోస్ట్‌తో తన అద్భుతమైన ఫోటోతో ప్రేక్షకులను ఆకర్షిస్తూ సోషల్ మీడియాను తుఫానుగా మార్చేసింది. ఆమె తన తాజా చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' విడుదలను జరుపుకోవడానికి ఎంచుకున్న మంత్రముగ్ధులను చేసే సమిష్టిలో ఆమె తప్పుపట్టలేని ఫ్యాషన్ సెన్స్ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రత్యేకమైన రోజున, హెబ్బా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన చిత్రాలను పంచుకుంది. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, హెబ్బా చక్కదనం మరియు అధునాతనతతో కూడిన ఉత్కంఠభరితమైన చీరను ధరించింది. సంక్లిష్టమైన ఎంబ్రాయిడరీతో అలంకరించబడిన బంగారు చీర సాంప్రదాయ మరియు సమకాలీన డిజైన్ ఖచ్చితమైన సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. విస్తృతమైన నమూనాలతో రూపొందించబడిన ఆమె బ్లౌజ్ చీరను దోషపూరితంగా పూర్తి చేస్తుంది. పోస్ట్ శీర్షికలు: "హనీమూన్ ఎక్స్‌ప్రెస్ డే!" ఆమె కొత్త సినిమా విడుదల ఉత్సాహాన్ని ప్రతిధ్వనిస్తోంది. ఆమె స్టేట్‌మెంట్ చెవిపోగులు మరియు సాంప్రదాయ బ్యాంగిల్స్‌తో సమిష్టిని పూర్తి చేసింది.